ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక

Bullet Edition

గురువారం 24 అక్టోబరు 2024 | www.prajaasswaramdaily.com | 2pm

## జానీ మాస్టర్‌కు బెయిల్



**హైదరాబాద్, ప్రజాస్వరం :** లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్‌కు ఉపశమనం లభించింది. తెలంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. తనపై జానీ మాస్టర్ లైంగికదాడికి పాల్పడినట్లు మహిళా కొరియోగ్రాఫర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. దీంతో సెప్టెంబర్ 16న ఆయనపై నార్సింగి పోలీసులు 376, 506, 323 సెక్షన్ల కింద కేసు నమోదుచేసి అరెస్టు చేశారు. తాజాగా ఆయనకు తెంగాణ హైకోర్టు బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. దీంతో జానీ ఈరోజు సాయంత్రం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యే అవకాశం ఉందని సమాచారం. జాతీయ అవార్డుల ప్రదానోత్సవం నేపథ్యంలో అక్టోబర్ 6 నుంచి 9 వరకు జానీ మాస్టర్‌కు కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది. ఆ గడువు ముగిసిన తర్వాత మళ్లీ జైలుకు వెళ్లారు.

## ఎన్నోసార్లు బాధపడ్డా



ముంబయి: నటి కృతిసనన్ నటించిన సరికొత్త చిత్రం 'దో పత్తి'. మిస్టరీ థ్రిల్లర్. శశాంక చతుర్వేది డైరెక్టర్. నెట్‌ఫ్లిక్స్ ఫిల్మ్‌గా ఈనెల 25న ఇది విడుదల కానుంది. దీంతో ప్రమోషన్స్‌లో బిజీగా పాల్గొంటుంది. ఇటీవల ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తన సోదరి నుపూర్ గురించి మాట్లాడారు. బంధువులు మమ్మల్ని ఒకేలా చూడరని అన్నారు. అందుకు నేను ఎన్నోసార్లు బాధపడ్డానని చెప్పారు.


కృతిసనన్ సోదరిగా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టారు నుపూర్ సనన్. "నుపూర్, నేను ఎంతో సరదాగా ఉంటాం. అన్ని విషయాలు షేర్ చేసుకుంటాం. తను కూడా ఇటీవల నటిగా తెరంగేట్రం చేసింది. విభిన్నమైన చిత్రాల్లో యాక్ట్ చేస్తూ నటిగా గుర్తింపు తెచ్చుకోవాలని ప్రయత్నిస్తుంది. మేమిద్దరం ఒకే రంగంలో ఉండటం వల్ల బంధువులు మాత్రం మమ్మల్ని పోల్చి చూస్తుంటారు. నాతో ఒకరకంగా తనతో మరోలా ప్రవర్తిస్తుంటారు. వారి ప్రవర్తన చూసి నేను చాలాసార్లు కోపం తెచ్చుకున్నా. మా ఇద్దరినీ పోల్చి చూడాల్సిన అవసరం ఏముంది? తను ఇండస్ట్రీలోకి అడుగుపెట్టి ఎన్నో రోజులు కాలేదు. నేను ఇక్కడి వచ్చి దాదాపు పదేళ్లు అవుతోంది. అని కృతిసనన్ ప్రశ్నించారు.

## ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ



అమరావతి: విజయవాడ.. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి చంద్రబాబు నివాసం వద్ద కొండచిలువ కలకలం రేగింది. ఏదో జంతువును మింగి మీడియా పాయింట్ వద్ద కొండచిలువ చనిపోయినట్లు అక్కడి స్థానికులు గుర్తించారు. వెంటనే సీఎం భద్రతా సిబ్బందికి సమాచారమిచ్చారు. కొండచిలువను అక్కడి నుంచి తొలగించేందుకు ఏర్పాటు చేశారు.

# కుంభకోణం పటాసులా పేలుతుంది



"తాము సియోల్ నుంచి హైదరాబాద్‌లో దిగేలోపే కుంభకోణాల్లో ఏదొకటి పేలుతుంది

మంత్రి పొంగులేటి"

**సియోల్ నుంచి హైదరాబాద్ వచ్చేలోపు..**
**నాలుగైదు కుంభకోణాలున్నాయి**
**అరెస్టా? జైలా అనేది చట్టం**
**చూసుకుంటుంది : మంత్రి పొంగులేటి**

హైదరాబాద్, ప్రజాస్వరం:

బీఆర్ఎస్ హయాంలో అనేక అవకతవకలు జరిగాయని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. అప్పట్లో ఫోన్ ట్యాపింగ్‌కు పాల్పడ్డారని ఆరోపించారు. ధరణి, ఇతర నాలుగైదు కుంభకోణాలు చేశారన్నారు. కుంభకోణాల్లో ఏదో ఒకటి దీపావళి లోపే టపాసులా పేలుతుందన్నారు. తాము సియోల్ నుంచి హైదరాబాద్‌లో దిగేలోపే పేలుతుందని వెల్లడించారు. అరెస్టు చేయలా.. జీవితకాలం జైలులో పెట్టాలా అనేది చట్టం చూసుకుంటుందన్నారు. ఆస్తుల రికవరీ కూడా చట్టమే చూసుకుంటుందన్నారు. తామ నిర్ణయం కాదు. తాతలు, తండ్రుల ఆస్తుల్లాగా చట్టాలను అతిక్రమించి సంపాదించాధించారన్నారు. వారంతా ఫలితాలు అనుభవిస్తారని పొంగులేటి తెలిపారు.

## మూసీ పునరుజ్జీవం పేరిట

# అవినీతికి తెర

**కాంగ్రెస్ పై కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శ**



**హైదరాబాద్, ప్రజాస్వరం :** మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతికి తెరలేపిందని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారు. మూసీ నిర్వాసితుల ఇళ్ల కూల్చివేతలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. "కాళేశ్వరం ను బీఆర్ఎస్ ఏటీఎంలా వాడుకుంది. మూసీని కాంగ్రెస్ ఏటీఎంలా మార్చుకోవాలనుకుంటోంది. ఈ ప్రాజెక్టు పేరుతో రూ.లక్షన్నర కోట్లు అప్పు చేయడం దుర్మార్గం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉంది. వడ్డీల రూపంలో 10నెలల్లోనే రూ.60వేల కోట్లు చెల్లించారు. పాలకులు చేస్తున్న అప్పులతో ప్రజలపై భారం పడుతుంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేతులెత్తేసింది. మూసీ ప్రక్షాళనకు భాజపా వ్యతిరేకం కాదు. కాంగ్రెస్ దోపిడీ, పేదల ఇళ్ల కూల్చివేతకు మాత్రమే వ్యతిరేకం. రాష్ట్ర ప్రభుత్వ తీరుకు నిరసనగా శుక్రవారం ఇందిరాపార్కు వద్ద భాజపా ఆధ్వర్యంలో మహాధర్నా చేపడుతున్నాం"అని బండి సంజయ్ తెలిపారు.



## పీహెచ్‌సీని ప్రారంభించిన మంత్రులు

**సంగారెడ్డి,ప్రజాస్వరం :** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం దౌల్తాబాద్ లో 1.56 కోట్ల రూపాయలతో నిర్మించిన నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జిల్లా ఉమ్మడి జిల్లా ఇన్చార్చి మంత్రి కొండా సురేఖ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, కలెక్టర్ క్రాంతి వల్లూరు, డిఎంహెచ్వో గాయత్రి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రెండోరోజు ఈడీ విచారణ

**రంగారెడ్డి-మేడ్చల్ కలెక్టర్‌గా పనిచేసిన అమోయ్ కుమార్**



**హైదరాబాద్, ప్రజాస్వరం:** రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల కలెక్టర్‌గా పనిచేసిన అమోయ్ కుమార్ రెండో రోజు ఈడీ విచారణకు హాజరయ్యారు. భూదాన్ భూముల అక్రమాల కేసుల్లో ఆయన్ను ఈడీ అధికారులు విచారిస్తున్నారు. మహేశ్వరం మండలం నాగారంలో భూదాన్ భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు ఫిర్యాదులు అందాయి. రూ.వందల కోట్ల విలువైన 42 ఎకరాలను అక్రమంగా బదిలీ చేసినట్లు తెలుస్తోంది. రంగారెడ్డి కలెక్టర్‌గా అమోయ్ ఉన్న సమయంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. ఈక్రమంలో బుధవారం ఆయన్ను ఈడీ అధికారులు సుదీర్ఘంగా ప్రశ్నించారు. తిరిగి గురువారం ఈ విచారణ కొనసాగుతోంది.



## బెదిరించిన వ్యాపారి అరెస్టు

- **రూ.5 కోట్లు ఇవ్వాలని బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్‌కు డిమాండ్**

ముంబయి : బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ పేరుతో రూ.5 కోట్లు డిమాండ్ చేస్తూ బెదిరించిన జంషెడ్‌పూర్‌కు చెందిన కూరగాయల వ్యాపారిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఈ నెల 18న ముంబై ట్రాఫిక్ పోలీసులకు ఓ బెదిరింపు సందేశం వచ్చింది. జంషెడ్‌పూర్‌లోని స్థానిక పోలీసుల సహాయంతో బెదిరింపులకు పాల్పడిన వ్యక్తిని ట్రాక్ చేసి అరెస్టు చేశామన్నారు. తదుపరి విచారణ కోసం అతన్ని ముంబయికి తీసుకు వస్తామని తెలిపారు. ఇక తాను అడిగిన సొమ్ము చెల్లించకపోతే సల్మాన్ ఖాన్ ప్రాణాలకు ముప్పు తప్పదని సదరు వ్యక్తి తన బెదిరింపు సందేశంలో పేర్కొన్నాడు. "దీనిని తేలికగా తీసుకోవద్దు. సల్మాన్ ఖాన్ సజీవంగా ఉండి, లారెన్స్ బిష్ణోయ్‌తో శత్రుత్వాన్ని ముగించాలనుకుంటే రూ. 5 కోట్లు చెల్లించాలి. ఒకవేళ డబ్బు ఇవ్వకపోతే పరిస్థితి దారుణంగా ఉంటుంది అని సందేశం పంపాడు.

## పోలీసు భార్యల ధర్నా



**సిరిసిల్ల, ప్రజాస్వరం:** ఒకే పోలీసు విధానం ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో 17వ బెటాలియన్ పోలీసుల భార్యలు ధర్నా చేపట్టారు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రంలో ఉన్న పోలీసు విధానాన్ని అమలు చేయాలన్నారు. తమ భర్తలను లోపల కూలి పనులు చేయిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు విధులకు, వాళ్లు చేస్తున్న పనికి సంబంధం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన చేస్తున్న వారిని పోలీసులు అదుపులోకి తీసుకుని 17వ బెటాలియన్‌కు తరలించారు.

**కేటీఆర్‌ను అడ్డుకున్న మహిళలు**

ఆదిలాబాద్ పోరుబాటకు వెళ్తున్న భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని డిచ్‌పల్లి 7వ బెటాలియన్ వద్ద పోలీసుల భార్యలు అడ్డుకున్నారు. తమకు న్యాయం చేయాలని ఆయన్ను కోరారు. పోలీసు విధానంపై అసెంబ్లీలో చర్చిస్తామని హామీనిచ్చారు. అంతకుముందు ఒకే పోలీసు విధానం అమలు చేయాలని రోడ్డుపై ఆందోళన చేపట్టారు. దీంతో నిజామాబాద్-కామారెడ్డి మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

## ఫిరాయింపులు జీర్ణించుకోలేకపోతున్నా

- **ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి**
- **అందుకే ఖర్గేకు లేఖ రాస్తున్నా..**

**హైదరాబాద్, ప్రజాస్వరం:** ఫిరాయింపులు జీర్ణించుకోలేకపోతున్నానని, టీపీసీసీ కార్యకర్తలు సైతం ఇబ్బందులు ఎదురవుతున్నాయని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అన్నారు. తీవ్ర మానసిక బాధతో పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గేకు లేఖ రాసినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులను తాను జీర్ణించుకోలేకపోతున్నానన్నారు. ఆ బాధతోనే మల్లికార్జునఖర్గేకు లెటర్ రాస్తున్నానన్నారు. అందుకు తాను విచారిస్తున్నానని ఆవేదన వ్యక్తం చేశారు. కొన్ని స్వార్థపూరిత శక్తులు అభివృద్ధి నెపంతో పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్నాయి'' అని జీవన్‌రెడ్డి విమర్శించారు.